**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు

**RAJADHANI VARTALU**



For advertisements
Call @
9985253306
9440662699

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 131, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శుక్రవారం, 27-10-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

## అయోధ్య మందిర ప్రతిష్ఠ మహోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం



అయోధ్యలోని మహా దేవాలయం ప్రారంభానికి సిద్ధమైంది. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆలయ నిర్మాణ పురోగతి చిత్రాలను ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్నాయి. ఈ ఆలయాన్ని వచ్చే ఏడాది జనవరి 22న ఆలయాన్ని ప్రారంభించాలని ఆలయ కమిటీ తీర్మానం చేసింది. ఈ నేపథ్యంలో అయోధ్య రామ మందిర తీర్థ క్షేత్ర సభ్యులు ప్రధాన మంత్రిని కలిసి, ఆలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆయన్ని ఆహ్వానించారు. మూడు అంతస్తుల్లో నిర్మిస్తోన్న ఆలయానికి సంబంధించిన గ్రౌండ్ ఫ్లోర్ పనులు డిసెంబర్ నాటికి పూర్తి కానున్నట్టు ట్రస్టుసభ్యులు తెలిపారు. జనవరి 22న ఉత్తారాణ పుణ్యకాలంలో పుష్య మాసం ద్వాదశి పుణ్యతిథిలో మృగశిర నక్షత్రంలో సోమవారంలో రాముడికి మిత్రతారలో ఈ ఆలయ శంకుస్థాపనకు వేద పండితులు ముహూర్తం నిర్ణయించారు. ఇక 2020 ఆగష్టు 5న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆలయానికి శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే.

# బస్సు యాత్ర ప్రజల్లోకి వైసీపీ మంత్రులు

### బస్సు యాత్ర

ప్రజల్లోకి వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతల ఏపీలోని వైసీపీ ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమవుతోంద. ఇందులో భాగంగా నేటి నుంచి ప్రజల్లోకి వెళ్లేందుకు బస్సు యాత్రను ప్రారంభించింది. మూడు ప్రాంతాల్లో నేటి నుంచి సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభమైంది. ప్రతిరోజూ రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో బహిరంగ సభలను నిర్వహిస్తారు. సామాజిక బస్సు యాత్ర మూడు దశల్లో జరగనుంది. గురువారం నుంచి ప్రారంభం అయ్యే మొదటి దశ యాత్ర నవంబర్ 9 వరకు కొనసాగుతుంది.

తొలి విడతలో మూడు ప్రాంతాల్లోని 39 నియోజకవర్గాల్లో ఈ యాత్ర కొనసాగుతుంది. సామాజిక సాధికార యాత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సీఎం వైఎస్ జగన్ చేసిన మేలును వివరించనున్నారు. సంక్షేమాభివృద్ధి పథకాలతో వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని చెప్పేందుకు ఈ యాత్రను చేపట్టారు.



నేటి యాత్ర రాష్ట్రంలోని ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), శింగనమల (అనంతపురం జిల్లా), తెనాలి(గుంటూరు జిల్లా)లో ప్రారంభమైంది. ఆదివారాలు మినహా మిగిలిన ఆరు రోజులు యాత్ర కొనసాగనుంది. ఆయా నియోజకవర్గానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వారితో మమేకమవుతూ యాత్ర కొనసాగుతుంది. బస్సు యాత్ర నియోజకవర్గాల వారీగా షెడ్యూల్ ఇలా ఉంది.

అక్టోబర్ 26 –ఇచ్ఛాపురం, తెనాలి, శింగనమల
అక్టోబర్ 27 –గజపతినగరం, నరసాపురం, తిరుపతి
అక్టోబర్ 28 –భీమిలి, చీరాల, పొద్దుటూరు
అక్టోబర్ 30 –పాడేరు, దెందులూరు, ఉదయగిరి
అక్టోబర్ 31 –ఆముదాలవలస, నందిగామ, ఆదోని
నవంబర్ 1 –పార్వతీపురం, కొత్తపేట, కనిగిరి
నవంబర్ 2 –మాడుగుల, అవనిగడ్డ, చిత్తూరు
నవంబర్ 3 –నరసన్నపేట, కాకినాడ రూరల్, శ్రీకాళహస్తి
నవంబర్ 4 –శృంగవరపుకోట, గుంటూరు ఈస్ట్, ధర్మవరం
నవంబర్ 6 –గాజువాక, రాజమండ్రి రూరల్, మార్కాపురం
నవంబర్ 7 –రాజాం, వినుకొండ, ఆళ్లగడ్డ
నవంబర్ 8 –సాలూరు, పాలకొల్లు, నెల్లూరు రూరల్
నవంబర్ 9 –అనకాపల్లి, పామర్రు, తంబళ్లపల్లె

ప్రతి నియోజకవర్గంలో బస్సు యాత్రలో ఎమ్మెల్యేలు, ప్రాంతీయ సమన్వయకర్తలు , ముఖ్య నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 200 మంది నాయకులు కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. అనంతరం మీడియా ప్రతినిధులతో సమావేశమై యాత్ర గురించి వివరిస్తారు. బస్సు యాత్ర వెళ్లే మార్గంలో నాయకులు ముందుగా నిర్ణయించిన స్టాప్‌లలో బస్సుపై ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ముఖ్య నాయకులు మాట్లాడతారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఈ యాత్రను కొనసాగే విధంగా షెడ్యూల్ తయారు చేశారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం 12 మంది ఆంధ్రుల దుర్మరణం..

కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిక్‌బళ్లాపూర్ దగ్గర ఓ టాటా సుమో కారు.. ట్యాంకర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో 12 మంది దుర్మరణం చెందారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు ఆంధ్రప్రదేశ్ లోని సత్యసాయి జిల్లా గోరంట్లకు చెందిన వారిగా గుర్తించారు. గురువారం తెల్లవారుజామున చిక్కబళ్లాపుర శివార్లలోని మొబైల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని టాటా సుమో ఢీకొట్టింది. దీంతో టాటా సుమోలో ఉన్న 12 మంది చనిపోయారు. బెంగళూరు సమీపంలోని చిక్కబళ్లాపూర్ శివార్లలో బెంగళూరు–హైదరాబాద్ జాతీయ రహదారి–44పై ఉన్న ట్రక్కును ఎస్‌యూవీ ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో మరో ఇద్దరు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున పొగమంచు బాగా ఉ ండటంతో.. డ్రైవర్ లారీని గమనించి ఉ ండకపోవచ్చని, దీంతో ఈ ప్రమాదం జరిగి ఉ ండవచ్చని చిక్కబళ్లాపూర్ ఎస్పీ డీఎల్‌నగేష్ తెలిపారు. మరణించిన వారిలో ఓ చిన్నారి, ముగ్గురు మహిళలు, 9 మంది పురుషులు ఉ న్నారు. మృతులు ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తున్నారని సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఎస్పీ చెప్పారు. ఓ మహిళ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిక్కబళ్లాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ డీఎల్ నగేశ్ తెలిపారు.

మృతులు ఆంధ్రప్రదేశ్‌లోని గోరంట్లకు చెందినవారని, బెంగళూరులోని హొంగసంద్రలో నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. దసరా పండుగకు సొంతూరికి వచ్చి మళ్లీ బెంగళూరుకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.






# రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

**పంట పొలాలకు సాగునీరు అందించాలని దుగ్గిరాల డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా**

**అఖిలపక్ష రైతు సంఘాలు, హైలెవల్ ఛానల్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా**

**పెద్ద ఎత్తున మద్దతు తెలిపిన టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం నాయకులు, రైతులు**



దుగ్గిరాల, అక్టోబర్ 25 : పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్ ఎత్తిపోతల పథకానికి వెంటనే నిధులు మంజూరు చేసి పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష రైతు సంఘాలు, హైలెవల్ ఛానల్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దుగ్గిరాల డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఇంజనీరు కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. మొదటిగా దుగ్గిరాల టీడీపీ కార్యాలయం నుంచి ఇంజనీర్ కార్యాలయం వరకు సాగునీరు అందించలేని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు రాజీనామా చేయాలంటూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ విద్యావతికి రైతుల పరిస్థితి గురించి వివరించారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడం వలనే పనులు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే నిధులను విడుదల చేసి ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చి సాగు భూమికి 6 వేల క్యూసెక్కుల నీరు అందించాలని, కాల్వలలో పేరుకుపోయిన తూటుకాడ, గుర్రపుడెక్కను తొలగించాలని కోరారు. రైతు సమస్యలను పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్ళి రెండు రోజుల్లో పరిష్కరిస్తామని ఏఈ వై విద్యావతి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా తెలుగు రైతు నాయకులు మాట్లాడుతూ నీరు అందక పొలాలు నెర్రెలిచ్చి ఎండిపోతున్నాయన్నారు. పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్ ఎత్తిపోతల పథకాన్ని గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తి చేయగా నాలుగున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం 20 శాతం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయలేకపోయిందని ఫలితంగా ఈ ప్రాంతంలో పొలాలకు నీరు అందక ఇబ్బందులు పడుతున్నామన్నారు. సాగునీరు విడుదల చేయకపోవడంతో సుమారు 25 వేల ఎకరాల్లో సాగు ఇబ్బందుల్లో పడిందన్నారు. జలవనరుల శాఖ మంత్రి నోటి పారుదల శాఖమంత్రి అని, తన శాఖపై ఆయనకు ఏ మాత్రం అవగాహన లేదని విమర్శించారు. వైసీపీ పార్టీ పేరులోనే రైతు అని పెట్టుకుంది కానీ ఏ మాత్రం రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో సాగునీటి కొరత ఏర్పడిన సమయంలో అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు అండగా ఉండేవారని అన్నారు. అధికారులు హామీ మేరకు రెండు రోజుల్లో రైతుల సమస్యలను పరిష్కరించకుంటే తదుపరి కార్యచరణ రూపొందించి ఉద్యమిస్తామన్నారు.

జనసేన, సీపీఐ, సీపీఎం నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందని విమర్శించారు. హైలెవల్ ఛానల్ కింద ఉన్నటువంటి 26,232 ఎకరాలలో పంట ఎండిపోతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదన్నారు. జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు రైతు సమస్యలపై తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. పట్టిసీమ, పులిచింతల ప్రాజెక్టుల నుంచి కృష్ణా డెల్టాకు నీరు తీసుకువచ్చి తూర్పు, పశ్చిమ కెనాల్ ఆయకట్టల కింద ఉన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులు మాట్లాడుతూ జూన్, జూలైలో నీరు అందక పంట ఎండిపోయిందని, సెప్టెంబర్‌లో కురిసిన వర్షాల వల్ల మరల పంట మునిగిపోగ ఇప్పుడు సాగునీరు లేక కళ్ళెదుటే ఎండిపోతున్న పంటను కాపాడుకోలేక దైన్య స్థితిలో ఉన్నామని రైతులు విలపించారు. కాల్వల మరమ్మత్తులు చేపట్టకపోవడం, తూటుకాడ తీయకపోవడంతో అరకొరగా వస్తున్న నీరు పొలాలకు చేరడం లేదన్నారు. సాగునీరు అందడం లేదని ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. నీటి కోసం ఒక్కొక్క రైతు రూ. 10 వేలు ఖర్చు చేస్తుంటే రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. సాగునీరు అందకపోవడంతో పంట చేతికి వస్తుందో లేదో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి విడుదలలో అలసత్వం తగదని, పంటలు ఎండిపోతున్నాయన్నారు. రైతుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని, పంటలకు సరిపడా 6 వేల క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేయాలని, కాంట్రక్టర్లకు రూ. కోటి 32 లక్షల పాత బకాయిలు విడుదల చేసి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, సీపీఐ, సీపీఎం, నాయకులు, రైతులు పెద్ద ఎత్తున

# మళ్లీ మోసానికి రెడీ అవుతున్న- నారా, పవన్ ల ఉమ్మడి మేనిఫెస్టో

పదేళ్ల కిందట కలిసికట్టుగా ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో) విడుదల చేసి, ఎన్నికల్లో గెలిచాక, దాన్ని చెత్త బుట్టలో పడేసిన చంద్రబాబు-పవన్ కళ్యాణ్ ల ధ్వయం , 2024 ఎన్నికలకు ఉమ్మడి మేనిఫెస్టో అంటూ మరోసారి ఏపీ ప్రజల్ని మోసగించేందుకు ముందుకొస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలంటూ, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

2014 ఎన్నికల్లో పవన్ ఫోటోతో మేనిఫెస్టోను విడుదల చేసి, టిడిపి తరఫున ఎన్నికల ప్రచారం చేసిన పవన్, హామీల అమలు బాధ్యత తనది కూడానని చెప్పి,ఏ ఒక్క హామీని సరిగా అమలు పరచకపోయినా, ఏనాడు ప్రశ్నించకుండా, మళ్లీ సిగ్గు లేకుండా టిడిపి పొత్తుతో ఉమ్మడి ప్రణాళికంటూ, వినూత్న హామీలంటూ, కరపత్రాలపై ఉమ్మడి సంతకాలు చేసి ప్రకటించడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నార న్నారు. ఎన్నికల్లో గెలిచినాక హామీలను గాలికి వదిలేసి, టిడిపి మేనిఫెస్టోను చివరికి వెబ్సైట్లో నుంచి మాయం చేసిన రాజకీయ అవినీతి కంత్రిలను ప్రజలు మర్చిపోరన్నారు. ఆనాడు డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, కాపు రిజర్వేషన్లు, ఇంటికో ఉద్యోగం,నిరుద్యోగ భృతి అంటూ ఎన్నెన్నో వాగ్దానాలు ఇచ్చి, అమలు పరచని వైనం మనందరికీ తెలుసని, అందువల్ల డ్వాక్రా మహిళలు, రైతులు,నిరుద్యోగులతో సహా ప్రజలందరూ అప్పుల పాలై, ఎన్నెన్ని బాధలు పడ్డారో మనందరికీ తెలుసన్నారు.

2019 ఎన్నికల్లో వినూత్న మేనిఫెస్టోతో ప్రజల మనసులు గెలుచుకొని 151 శాసనసభ నియోజకవర్గాలు, 22 పార్లమెంట్ నియోజకవర్గాలలో అఖండ విజయం సాధించిన, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో, మేనిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథం గా భావించి, తొలి ఏడాదిలోనే 80 శాతం, కోవిడ్ కష్టాలను సైతం లెక్కచేయకుండా,ఈ 53 నెలల్లో 99.5% వాగ్దానాలను అమలు జరిపి, ప్రజల గుండెల్లో బలమైన స్థానాన్ని సంపాదించారన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ఇచ్చిన హామీలను అమలు జరిపే పథకాలను, పెత్తందారులకు నాయకత్వం వహిస్తున్న బాబు, పవన్ ల ధ్వయం కోర్టులకి ఎక్కి,ఎలా అడ్డుకున్నారో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రకుల పేదలు ప్రజలందరూ మర్చిపోరన్నారు. ఆనాడు హామీలు అమలు చేయించే బాధ్యత నాదంటూ తప్పక నిలదీస్తానన్న పవన్ ఏనాడూ ప్రజల గురించి పట్టించు కోలేదని, నిరంతరం మాయమాటలతో అబద్ధాలతో ప్రజల్ని వంచించి మోసగించారన్నారు. మళ్లీ ఇప్పుడు తగుదునమ్మా అంటూ ప్రజల్ని మోసగించేందుకు తీసుకొచ్చిన మేనిఫెస్టోను, ప్రజలు ఎవరూ నమ్మరన్నారు. ఒక్కసారి అంటున్న పవన్ మాకొద్దు, ఆఖరి సారంటున్న బాబు మాకు అస్సలు వద్దంటూ, పేదల పెన్నిధి,బడుగుల ఆశాజ్యోతి, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలను అందించిన సామాజిక న్యాయ రథసారధి, మా ఆరాధ్య దైవం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాలంటూ,ప్రజలంతా ముక్త కంఠంతో కోరుకుంటున్నారని, ఫ్యాను గుర్తు పైనే ఓట్లేసి, తిరిగి వైసిపి పార్టీని గెలిపించుకుంటా మంటున్నారని నారాయణమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు.

–అంకంరెడ్డి నారాయణమూర్తి

# "నిజం గెలవాలి" కార్యక్రమం

- **నారా భువనేశ్వరి "నిజం గెలవాలి" కార్యక్రమం**
- **చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తిలలో మూడు రోజుల పాటు పర్యటన**
- **చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ**

నారావారిపల్లి: టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం నుండి నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొననున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై పోరాటంలో భాగంగా ఆమె ఈ కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపుతోనే కేసు పెట్టారని, అసత్య ఆరోపణలతో జైల్లో పెట్టారనే విషయాన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి పోరాటాన్ని ఉధృతం చేసేందుకు నిజం గెలవాలి పేరిట కార్యక్రమాన్ని చేపట్టారు. నేటికి 46 రోజులుగా జైల్లో ఉంటున్న చంద్రబాబుకు మద్ధతుగా రోడ్డెక్కిన ప్రజలకు, ఆయా వర్గాల వారికి ఆమె ధన్యవాదాలు తెలుపనున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలను నారా భువనేశ్వరి పరామర్శిస్తారు.

కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి ధైర్యం చెప్పడంతో పాటు అండగా ఉంటామంటూ భరోసా ఇవ్వనున్నారు. తొలిరోజైన బుధవారం చంద్రగిరి నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొంటారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో ఆవేదన చెంది పాకాల మండలం, నేంద్రగుంట గ్రామానికి చెందిన కె.చిన్నబ్బ సెప్టెంబర్ 25న, చంద్రగిరికి చెందిన ఎ.ప్రవీణ్ రెడ్డి ఈ నెల 17న ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలను భువనేశ్వరి రేపు పరామర్శిస్తారు.

పరామర్శ అనంతరం చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ అగరాలలో చేపట్టిన "నిజం గెలవాలి" కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు భాగస్వాములు కానున్నారు.


అలాగే గురువారం తిరుపతి, శుక్రవారం శ్రీకాళ హస్తి నియోజకవర్గాల్లో నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీకాళ హస్తిలో పలు కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తారు.





| వర్గం | లబ్ధిదారుల సంఖ్య |
|---|---|
| ఎస్.సి | 67,513 |
| ఎస్.టి | 11,497 |
| బి.సి | 1,51,271 |
| మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్) | 5,100 |
| కాపు | 25,046 |
| ఇతరులు | 15,504 |
| మొత్తం | 2,75,931 |

| సంవత్సరం | లబ్ధిదారులు | లబ్ధి (రూ. కోట్లలో) |
|---|---|---|
| 2019-20 | 2,36,344 | 236.34 |
| 2020-21 | 2,73,476 | 273.47 |
| 2021-22 | 2,54,646 | 254.64 |
| 2022-23 | 2,61,516 | 261.51 |
| 2023-24 | 2,75,931 | 275.93 |
| మొత్తం | | 1,301.89 |




| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య లక్షల్లో | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
|---|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN | 52.57 | 31,005 | లేదు.. రైతన్నకు సకాలంలో సాయం అందించాలన్న ఆలోచనే లేదు.. రూ. 87 వేల కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని 2014లో మాటిచ్చి దిగిపోయే నాటికి రూ.15 వేల కోట్లు మాత్రమే విదిల్చిన వైనం.. |
| డా॥ వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 54.48 | 7,802 | బీమా క్లెయిమ్‌లు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో తెలియని పరిస్థితి..! ప్రీమియం సైతం రైతులే చెల్లించాల్సిన దుస్థితి.. |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 22.85 | 1,977 | ఈ-క్రాప్ లేదు.. అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. రైతన్నలు ఆఫీసులు, మధ్య దళారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పరిహారం అందుతుందో లేదో తెలియని దుస్థితి.. |
| కల్లం వద్దే ధాన్యం కొనుగోలు.. రైతులకు ఉచితంగా ఇస్తున్న గన్నీ బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ (GLT) వ్యయం.. | 32.78 | 58,773 82 | ఏ రోజూ MSP దక్కలేదు.. ఏడాదికి సగటున కొనుగోలు చేసింది కేవలం రూ. 8,000 కోట్ల ధాన్యమే.. కొనుగోలు చేసిన వాటికి చెల్లింపులు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో తెలియని అయోమయ పరిస్థితి.. లేబర్, ట్రాన్స్‌పోర్ట్ సంగతి దేవుడెరుగు.. గన్నీ బ్యాగులకు కూడా దిక్కులేని దుస్థితి.. మిల్లర్లు, దళారుల చేతులు తడపాల్సిన వైనం.. |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | 61.67 | 7,751 | |
| మనం చెల్లించిన గత ప్రభుత్వ ధాన్యం సేకరణ బకాయిలు.. | | 960 | |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 41,266 | వేళాపాళా లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా.. నాణ్యత లోపం కారణంగా మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన దయనీయ స్థితి.. ఉచిత విద్యుత్‌ను నీరుగారుస్తూ రూ. 8,845 కోట్లు బకాయి పెట్టిన పరిస్థితి.. |
| ఫీడర్లు, సబ్ స్టేషన్ల ఆధునీకరణ.. | | 1,700 | |
| గత ప్రభుత్వ కరెంటు బకాయిలు (మనం మన మీద వేసుకున్నది) | | 8,845 | |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 3,093 | ఎన్నికలకు 2 నెలల ముందు వరకు సబ్సిడీయే లేదు.. ఆ తర్వాత కూడా రూ. 2 లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని చెప్పి రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి.. |
| శనగ రైతులకు బోనస్ | | 300 | లేదు |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 5.66 | 2,639 | తమవారికి, తమ వర్గానికే మేలు కలిగేలా చర్యలు.. |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.37 | 172 | ఇచ్చింది అరకొర.. |
| వైఎస్సార్ యంత్రసేవా పథకం | | 1,052 | గతంలో అరకొర ట్రాక్టర్లు పంపిణీ.. ప్రజాప్రతినిధులు ట్రాక్టర్ల డీలర్లతో కుమ్మక్కై స్కీమ్ ల పేరుతో స్కామ్‌లు.. |
| విత్తన సబ్సిడీ | 70.88 | 1,209 | సమయానికి విత్తనాలు అందించింది ఏనాడూ లేదు.. నాసిరకం విత్తనాలు.. చేంతాడంత క్యూలలో మండల కేంద్రాల వద్ద రోజుల తరబడి ఎదురు చూపులు.. |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (మనం చెల్లించిన గత ప్రభుత్వ బకాయిలతో సహా) | 73.88 | 1,835 | రైతులకు రూ.1,180 కోట్ల వడ్డీ బకాయిలు పెట్టి సున్నా వడ్డీ పథకాన్ని నిర్వీర్యం చేసిన దుస్థితి.. |
| మనం చెల్లించిన గత ప్రభుత్వ విత్తన బకాయిలు | | 384 | బకాయిలు పెట్టిన వైనం.. నాసిరకం విత్తనాలు, కల్తీ పురుగు మందులు, ఫెర్టిలైజర్లు.. తమకు అనుకూలంగా ఉన్న కంపెనీలకే లబ్ధి కలిగేలా చర్యలు.. |

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
9440662699, www.rajadhanivartalu.com

● విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

● యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

● ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

● యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

● కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

● అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యం.ఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

● చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

● డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

● శాస్త్రి బామ్ ఆయిల్
మంగళగిరి
7999959999

● రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

● వీడియో షూటింగ్
హరీష్
9666643567

● యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

● గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

● మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

● ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

● జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

● ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

● ఐవిస్ ఇ-సర్వేలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

● ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

● చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

● ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

● యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

● శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

● పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

● ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

● సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

● ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

● డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

● నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

● అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

● ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

● రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

● కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికి పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

● జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

● శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

● జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

● Centuriaon University
Rollavaka , AP
9840015963

● NOVOTEL
VIJAYAWADA
0866-6688999

● Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

● అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

● SPRITS Colleges
Kadapa
9848664650

● Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

● Bismilla Biryani Point
Tadepalli
6300096288

● VIVA School
Nambur
0866 668 8999

● K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

● Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

● Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

● Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

● Hotel Ilapuram
Vijayawada
0866-2575251

● IVY Overseas
Vijayawada
73375 55680

● AICA Events
9133133688

● Lemontree Premier
Vijayawada
0866-6919999

● Manipal Hospitals
Vijayawada
0866-2469700

● Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

● REDEFINE HR
CHENNAI
9440 63553

● Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

● Rushad Opticals
Mangalagiri
99667 87654

● Madeena Trading Company
Vijayawada
9000628426


Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan